
# ఆంధ్రపత్రిక నుడికట్టు 19.



## ఆధారాలు

### అడ్డం

1. టిబెట్టు సరిహద్దులో బింకం.
3. వసిగొట్టటాలో వెనుతిరిగిన రాద్ధాంతముంది.
5. పరిశుద్ధిమప్పరా! అందువల్ల తెలంగాణా దేవాలయం నిర్మించవచ్చు.
6. ప్రారంభంలో 8 అడ్డాన్ని పరిశీంచేయగా వచ్చే చిరునవ్వు.
8. నిరంతర పాలితుడు దాచిన పద్ధతి.
9. చిట్ల బంట్రోతు ప్రేడ్ మార్క్.
11. బొమిక (దాతలచేతికి ఉండదట)
15. విపనక్ర దేవతల సేనీదు.
16. ఫుట్టుకతో కాక మరణించేటప్పుడొచ్చే జ్ఞానం.
19. 12 నిలువు కొమ్ముదీర్ఘమైతే సంధి
20. మణిపూర్ దగ్గర ఒకసంస్థానం. మూడూళ్ళ పెట్టు!
21. వామనావతారంలో అధోగతికి దారితీసిన దానం ఆహుతివడం.

### నిలువు

1. చివర దశ తిరగబడ్డ విపత్తు.
2. పూసలహారంలో యోచన.
3. పేదరికం కాదు ఘనత.
4. పోలు చివరనున్న పాణెసులు.
5. ...మంచిబాలుడు.
7. దేశవాళీ ఛందస్సు వివాదం.
10. కొళ్ళాగజ్జలో...కూర.
12. పరుగులిడక సముద్రం వెనుతిరిగి చూడు.
13. పదరు మంచిప్రతి వైద్యశాల.
14. ద్రౌపది అయిదుగురి ఆలి?
17. నా తెలివిలో వికారం లేక పోతే ఇంద్రా పారిస్ చూడవచ్చు.
18. వి త్తంలోన కలిపితే బీజం.

## 18-వ నుడికట్టుకుజవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1చ | తు | 2రం | గ | 3ము | ■ | 4కూ | 5త |
| 6లో | తు | ■ | ప | ■ | 7దం | 8తి | ■ | ర |
| ■ | రు | ■ | 9ము | 10డి | ■ | 11లా | స | ము |
| 12శౌ | దు | 13క | ■ | ప్ప | ■ | దా | ■ | ■ |
| రు | ■ | 14ల | క్క | ■ | 15కో | న | ■ | 16రో |
| ■ | ■ | క | ■ | 17మే | ■ | 18ము | 19ని | గి |
| 20కో | కి | ల | ■ | 21నా | 22లో | ■ | వా | ■ |
| రి | ■ | 23ము | 24ది | ■ | గ | ■ | 25ర | మ |
| 26క | ప్ప | ■ | 27ట | ఠ | డ | ఢ | ణ | ■ |

## ★ సాక్షిగం ★

[12-వ పేజీ తరువాయి]

ఆయన అప్పుడే వెళ్లి నేవెళ్లేరు. పై ఊళ్ళో పనిమానుకుని శిపు అక్కడికి చేరుకుంటున్నారు. ఆ పాపపుసొమ్ము తెస్తున్నారు. బలహీనుడైన బీదవాడు అసూయతో చేసే అమానుషమైన పని ఆయన చేస్తున్నారు. ఆసొమ్ము తనకి వద్దు, తన పిల్లలకి వద్దు. ఆ సొమ్ములో ఒక్క దమ్మిడీ ముట్టుకున్నా తాము భగ్గున మండిపోతారు. తనకి ముగ్గురు ఆడపిల్లలున్నారు. వాళ్లకి పెళ్లిళ్ళు కావాలి. వద్దు...ఆ డబ్బు ఎంతమాత్రం తన కొద్దు.

అయిదుగురు పిల్లలతో...బడిపంతులు పనిచేస్తున్న భర్తతో...ప్రతి వస్తువు ధరా ఆకాశాన్నంటే పట్నంలో... పదిహేనేళ్ళయి తను గుట్టుగా కాపురం చేస్తోంది. తనువు పెట్టే చిచ్చు ఎలాంటిదో తను అప్పుడప్పుడు ఎరుగును. మనసు పెట్టే చిచ్చు... అబ్బ...హాబ్బ...మరీ ఇంత కార్చిచ్చా? ఎలా? ఎలా దీన్ని భరించడం?

నిజం చెప్పేస్తుందా? భర్తను బయటపెట్టుకుంటుందా?

వీల్లేదు. ఎంతమాత్రం వీల్లేదు.

ఇంట్లో ఎవరికీ కాఫీ లేనివాడు అయసాక్కరూ హోటల్లో కాఫీతాగివస్తే మందహాసంతో మన్నించింది.

చంటిపిల్లాడు జ్వరంతో బాధపడుతూంటే పదిగంటలకి పేకాటనుంచి వస్తే సహనంతో క్షమించింది. డబ్బుకోసం ఎవరు ఏ పని చెయ్యరు గనక? అందులో బలహీనుడైన తన భర్త తలపెట్టింది ఏమంత ఎక్కువ గనక?

మరి?

ఈ దురంతం తనకి తెలుస్తూ తన కళ్ళ ముందు సాగనిచ్చిందేనా?

'నువ్వు చూస్తూ ఊరుకున్నావా పెద్దక్కా, నన్ను తెలిసి తెలిసి ఈ మహాపాపానికి అప్పచెబుతావా పెద్దక్కా?... వెయ్యి రూపాయలు లంచంతిని నన్నీ రాతకి అంటగడతావా? ఈడబ్బు నీకు అరుగుతుందా పెద్దక్కా?'

'వద్దమ్మా నూకేదూ ఏడవకు—అలా జరగనియ్యను. నే బతికుండగా అలా జరగనివ్వను...'

కొద్ది గంటలలో సావిత్రి మొహం గుర్తించలేనంతగా మారిపోయింది. తన తెలివినంతటినీ కూడగట్టుకుని ఆఖరికి తల్లికిలా రాసింది:

'నీ ఈ తరం, వెయ్యిరూపాయల సొమ్మూ అందినవి. తల్లిదండ్రుల్ని పిల్లలు సాధారణముగా ఎప్పుడో ఒకప్పుడు అపార్థం చేసుకుంటారు. తెలిసో తెలియకో తప్పులు చేస్తూంటారు. అలాంటివారికి నే నేమీ అతీతురాల్ని కాదు. తల్లివి కాబట్టి నన్ను క్షమిస్తావు, అంతే చాలు.

'ఈమధ్య ప్రవేట్లు ఎక్కువగా చెప్పడం వల్ల ఆయనకి పైన మరో వంద దొరుకుతోంది. కిందటేడు ఇంగ్లీషు ఎగ్జామినరు అవడం చేత మరో మూడువందలు కలిసివచ్చాయి. సొమ్ముకి ఎటువంటి ఇబ్బందీ లేదు. వెయ్యీ తిరిగి పంపుతున్నానని మరోలా అనుకోకు. విలువైనది ఏమిటో నా కిప్పుడిప్పుడే తెలుస్తోంది

